జగనన్న గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- జేసీ శ్రీనివాసులు

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు గృహ నిర్మాణాలను అందజేస్తుందని, జగనన్న గృహాలను ఆయా కాంట్రాక్టర్లు త్వరగా పూర్తి చేయాలని ఆదిశగా అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ డి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శనివారం చీరాల మండలంలోని పలు జగనన్న కాలనీ లేబొట్లను జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు గృహ నిర్మాణాలను వేగవంతంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గృహ నిర్మాణాలలో లక్ష్యాలను సకాలంలో సాధించే విధంగా అధికారులు అందరూ సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. గృహ నిర్మాణాలలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

చంద్రబాబును అడ్డుకోవటం వైసీపీ పతనానికి నిదర్శనం

విశాలాంధ్ర - యద్దనపూడి : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అడ్డుకోవటం వైసీపీ పతనానికి నిదర్శనమని టీడీపీ మండలాధ్యక్షులు రంగయ్య చౌదరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలకు నిరసనగా మండలంలోని గన్నవరం గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను అనపర్తిలో అడ్డుకున్నందుకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి సైకో ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక పర్యటనను అడ్డుకుంటున్నారని అన్నారు. పరిపాలన చేతకాక రాష్ట్ర సమస్యలను పక్కదారిన పట్టిస్తున్నారని, ఈ రాష్ట్రాన్ని కాపాడగల నాయకుడు ఒక్క చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తిపాటి వేణుబాబు, సోమేపల్లి బాబు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పులిహోరా పంపిణీ

విశాలాంధ్ర-సంతమాగులూరు : అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మహాశివరాత్రి సందర్భంగా కోటప్ప కొండకు వెళ్లే భక్తజనులకు, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పుట్టవారిపాలెం జంక్షన్లో సర్పంచు గురుబ్రహ్మం యాదవ్ పులిహోర దద్దోజనం మజ్జిగ పంపిణీ చేయించడంతో అక్కడికి విచ్చేసి ప్రయాణికులు మరియు భక్తులు అల్పాహారముగా స్వీకరిస్తున్నారు.

పోలీసుల తీరు దుర్మార్గం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అనపర్తి పర్యటనను పోలీసులు అడ్డుకోవడమేకాక వ్యవమరించిన తీరు దుర్మార్గంగా ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపు మేరకు సాయిబాబా ఆధ్వర్యంలో శనివారం స్థానిక రథం సెంటర్ వద్ద నుంచి పంచాయతీ కార్యాలయం వద్దగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. సాయిబాబా మాటాడుతూ దేశంలో ఎక్కడ లేని విదంగా పోలీసులు రోడ్డుపై బైఠాయించి ప్రతిపక్ష నాయకుడు ర్యాలీని అడ్డుకున్న ఘటన ఏపిలోనే జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కాలరాస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబా నాయుడు పర్యటనకు నారా లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే పోలీసుల్ని అడ్డం పెట్టుకుని రాజ్యాంగ ఉల్లంఘనకు వైసిపి ప్రభుత్వం పాల్పడుతుందని ఆయన ఆవేదన చెందారు. వాహనాలను అడ్డుకుని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడును 7 కిలో మీటర్లు నడిపించినప్పటికి పట్టువదలని విక్రమార్కునిలా సభను విజయవంతంగా నిర్వహించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. అధికారంలో ఉన్న నవైసిపి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోయిందని ఇలాంటి ఘటనల వల్ల టిడిపికి మరింతగా ప్రజాదరణ పెరుగుతుందని ఆయన చెప్పారు. సైకో పోవాలి సైకిల్ రావాలి. ఏపిలో రాజ్యాంగాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంభం సుధీర్, వేములపల్లి శివకుమార్, కొన్నిపాటి లోకానంద్, టి.శ్రీధర్, పి. పున్నారావు ఉన్నారు.

'వెలిగొండ'పై ఎందుకంత నిర్లక్ష్యం

- ఏళ్లు గడుస్తున్నా కనిపించని పురోగతి
- పాలకుల హామీలు తప్ప ఆచరణలో కనిపించని నిజాయితీ
- వెలిగొండపై ఆధారపడ్డ మూడు జిల్లాల ప్రజానీకం
- ప్రాజెక్టులను సందర్శిస్తున్న ప్రతిపక్షాలు
- సమాధానం చెప్పడంలో అధికారుల నిర్లక్ష్యవైఖరి
- నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్న ముంపు గ్రామాల ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు మూడు జిల్లాల ప్రజలకు జీవనాధారం. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ప్రాజెక్టును మేమే పూర్తి చేస్తామంటూ ప్రకటనలు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రాజెక్టులపై నిర్లక్ష్యం. ప్రజలను నమ్మించి ఓట్లు వేపించుకొని అధికారంలోకి వచ్చిన తరువాత వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుంది. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తికావస్తున్నా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ ఏడాది వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఇటీవల చీమకుర్తి వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి ప్రకటించారు. వాస్తవానికి ప్రాజెక్టు పనుల్లో పురోగతిని గమనిస్తే ప్రాజెక్టు పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుంది. కనీసం ప్రాజెక్టు పనులు ఏ స్థాయికి చేరాయి, ఎప్పటిలోగా పూర్తవుతుంది ఎంత నిధులు అవసరం, ప్రభుత్వం నిధుల విడుదలలో అవలంభిస్తున్న వైఖరి ఏమిటీ అనే ప్రశ్నలకు సమాధానం చెప్పే నాధుడే కరువయ్యాడు. ఈ నెల 17వ తేదీన సీపీఐ ప్రతినిధి బృందం వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఉన్నత స్థాయి అధికారులెవరూ కూడా వారికి సమాధానం చెప్పేందుకు కనీసం ప్రాజెక్టు వద్దకు రాకపోవడం వారి నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. గడిచిన నాలుగేళ్లలో వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో పురోగతి నామమాత్రంగానే ఉంది. ముంపు గ్రామాల ప్రజలు సమస్యలు ఒక్కటి పరిష్కారం కాలేదు. బాధితులు అధికారుల చుట్టు తిరుగుతున్నా వారికి సమాధానం చెప్పే పరిస్థితి లేదు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తే ప్రకాశం, నెల్లూరు, కడప ఉమ్మడి జిల్లాలోని ప్రజలకు దాదాపు ఐదు లక్షల హెక్టార్లకు సాగునీరు, 50 మండలాలకు పైగా త్రాగునీరు అవకాశం కలుగుతుంది. అలాంటి ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వాలు ఎందుకు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నాయో అర్థం కావడం లేదు. గత 30 సంవత్సరాలుగా వెలిగొండ ప్రాజెక్టుపై రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చినప్పుడల్లా మేమే పూర్తి చేస్తామంటూ గొప్పలు చెప్పుకుంటున్నాయి. తీర అధికారంలోకి వచ్చినతరువాత ఆ ప్రాజెక్టుపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం పరిపాటిగా మారింది. ఇటీవల సీపీఐ ప్రతినిధి బృందంతో పాటు పలు రాజకీయ పార్టీల నేతలు కూడా వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వాస్తవానికి ప్రకాశం జిల్లాకు వెలిగొండ ప్రాజెక్టు జీవనాధారం. పశ్చిమ ప్రాంత ప్రజలు జీవితాల్లో మార్పు రావాలన్నా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా ప్రాజెక్టు పూర్తి అయితే తప్ప వారికి రెండోమార్గం లేదు. లక్షలాది మంది ప్రజలు ఆ ప్రాజెక్టుపై కోటి ఆశలు పెట్టుకుని ఉన్నారు. అలాంటి ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ఆ ప్రాంత ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంచను నెరవేర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. వామపక్ష, ప్రతిపక్ష పార్టీలు కూడా ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలన్న డిమాండ్ రోజు రోజుకు పెరుగుతున్న విషయం విధితమే. అధికార పార్టీకి చెందిన నేతలు మాత్రం ప్రాజెక్టును మేమే పూర్తి చేస్తామని చెప్పు కుంటున్న గొప్పలు ఎంతవరకు నెరవేరుస్తారో చూడాలి.

భక్తులకు అల్పాహారం అందించిన సర్పంచ్

విశాలాంధ్ర - సంతమాగులూరు : అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు వెళ్లే భక్తజనులకు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పుట్టవారిపాలెం జంక్షన్ వద్ద సర్పంచ్ గురు బ్రహ్మం యాదవ్ పులిహోర దద్దోజనం మజ్జిగ పంపిణీ చేశారు. భక్తులకు అల్పాహారం అందించి సర్పంచ్ భక్తిభావాన్ని చాటుకున్నారు.

భక్తులకు పానుగంటి కుటుంబీకుల అల్పాహారం

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం అగ్రహారంలోని బదరి కేదారేశ్వర శివాలయంలో శివరాత్రి సందర్భంగా శివుని దర్శించుకునేందుకు ఉదయం భక్తులు పోటెత్తారు. దేవాలయంకు వచ్చే భక్తులకు పానుగంటి హరినాధబాబు కుటుంబీకులు పులిహోర,శనగలు, ప్రసాదం, త్రాగునీరును పంపిణీ చేశారు.

స్వాములకు కుంచాల కుటుంబీకులు చద్ది

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర శివాలయంలో దాతల సహకారంతో మాల ధరించిన స్వాములకు అందించే చద్ది కార్యక్రమం 39వ రోజుకు చేరుకొంది. శనివారం కుంచాల పిచ్చిరెడ్డి లక్ష్మీ ,కంచాల గోపి దివ్య దంపతులు అభిషేకాలు, పూజలలో పాల్గొన్నారు. అనంతరం స్వాములకు చద్ది అందించారు.

మార్మోగిన శివనామస్మరణ

విశాలాంధ్ర-బల్లికురవ : మహాశివరాత్రి పర్వదినం పుష్కరించుకొని మండల పరిధిలోని నక్కబొక్కలపాడు, కొనిదేన, చెన్నుపల్లి, అంబడిపూడి, గుంటుపల్లి, కొమ్మినేనివారిపాలెం, వైదన, ముక్తేశ్వరం తదితర గ్రామాలలో శివనామస్మరణతో మారుమోగింది. శంక దమరుకం నాద హర హర మహాదేవ నామస్మరణతో గ్రామ సీమలు పులకించిపోయాయి. ఉదయం నుంచి భక్తులు భారీగా శివాలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. వేద పండితులు వివిధ రకాలైన పత్ర పుష్పాలతో ప్రత్యేక పూజలు,రుద్రాభిషేకం,పంచామృత అభిషేకాలు నిర్వహించారు. దేవాలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండకు మండలం నుంచి భక్తులు భారీగా తరలి వెళ్లారు.

భక్తులకు ఏ ఆటంకం లేకుండా పటిష్ట చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని శివాలయాల్లో భక్తులకు ఆటంకం లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి శివరాత్రి బందోబస్తు సందర్భంగా ప్రధానంగా ఉన్న గోవాడ, చిన్న గంజాం పుణ్యక్షేత్రాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో ఎక్కువ మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక భద్రత సిబ్బందిని నియమించామన్నారు. డీఎస్పీ స్థాయి అధికారులను పర్యవేక్షణతో మిగిలిన ఆలయాల్లో వాటి ప్రాధాన్యతను బట్టి సరిపడా సిబ్బందిని కేటాయిం చినట్లు తెలిపారు. భక్తులు ఎవరికీ అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు ప్రభల వద్ద, వ్యాపార సముదాయాల వద్ద దొంగతనాలు జరగకుండా సాధారణ దుస్తులలో పోలీస్ సిబ్బందిని ఎక్కువగా ఉపయోగించినట్లు తెలిపారు. మహిళలు చిన్నపిల్లల భద్రత కొరకు క్యూలైన్ల వద్ద మహిళా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ప్రధాన దేవాలయాల వద్ద అవుట్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి భక్తులకు తగు సూచనలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆలయాల వద్ద పోలీస్ సేవలను అన్నివేళల పొందవచ్చునని, అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోవద్దని విలువైన ధనాన్ని, వస్తువుల్ని, మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలతో వచ్చే భక్తులు పిల్లలను వదిలి వెళ్లకూడదని, దూర ప్రాంతాలనుండి వచ్చి ఆలయాల వద్ద రాత్రులు బసచేసే భక్తులు జనాలు రద్దీగా వున్నా ప్రదేశాలలో వెలుతురు ఎక్కువగా వున్న ప్రదేశాలలో ఉండాలన్నారు. ఏదైనా అవసరం ఉంటే ఆలయాలకు సమీపంలో ఉన్న ఔట్ పోస్టు వద్ద సంప్రదించాలని కోరారు.

పోటెత్తిన శివాలయాలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో మహా శివరాత్రి పండుగను ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. ఆనంద ఆశ్రమం, చందవరం, గంగదేవిపల్లి, పెద్దగుడిపాడు, ఇండ్లచెరువు గ్రామాల్లోని శివాలయాలను కుటుంబ సమేతంగా దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ఆనంద ఆశ్రమంలో శివరాత్రి సందర్భంగా ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి ఆధ్వర్యంలో పూజారి మణికంఠశర్మ విశ్వేశ్వర స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివపార్వతులకు కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతల సహకారంతో అన్నదానం చేశారు. మండలం నుంచి త్రిపురాంతకం, మహానంది, కోటప్పకొండ, శ్రీశైలం, అమరావతి తదితర పుణ్య క్షేత్రాలకు భక్కులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళారు.

శివ నామస్మరణతో మారు మోగిన ఆలయాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు చేసిన స్మరణతో శివాలయాలు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులతో శనివారం దేవాలయాలు కిట కిట లాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ముండ్లమూరు మండలంలోని అన్ని శివాలయాల్లో పూజలు సాగాయి. పెదరావిపాడు గ్రామంలో గల శ్రీ భ్రమరాంబ సమేత రాజ మల్లేశ్వర స్వామి. ముండ్లమూరులో మండ్ల మాంబసమేత మల్లికార్జున స్వామి, మారెళ్ళలో హరిహరదత్త క్షేత్రంలో భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి, పసుపు గల్లులో గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి, పులిపాడులో గంగా అన్నపూర్ణ సమేత పూర్ణేశ్వర స్వామి, ఈదరలో గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి, ఆలయాల ఆలయాలలో అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. స్వాములను ప్రత్యేక అలంకారంలో అలంకరించారు. ఆలయాల వద్ద భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల వద్ద భజనలు పలు సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి. పూజారులైన దురాకుల నగేష్ శర్మ, స్వర్ణ శ్రీనివాసరావు, స్వర్ణ సుబ్బారావు, కలిగట్ల కృష్ణ ప్రసాద్(మారెళ్ళ) స్వర్ణరమేష్, కొండూరు శ్రీరామ జనార్దన్ శర్మ పూజా కార్యక్రమాల్లో పాల్గొని పూజలు చేశారు.

ఆలయాల్లో మహాశివరాత్రి వెలుగులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మహాశివరాత్రి సందర్భంగా మండలంలో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శనివారం తెల్లవారుజాము నుండి ఆలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివ నామస్మరణతో ఆలయాలు మారు మోగాయి. ఆయా సామాజిక వర్గాలకు చెందిన అన్నదాన సత్ర కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. మహిళలు తెల్లవారుజాము నుండే స్వామివారిని దర్శించుకున్నారు. వేకువజాము నుండే కడలిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. సైకత శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పీసీపల్లి మండలంలోని వెంగళాపురం సమీపంలోని పాలేరునది ఒడ్డున వెలసిన శ్రీ గంగా సమేత పంచలింగాలకొండ, పెద అలవలపాడులో ఉమాసోమేశ్వర స్వామి, పెదఇర్లపాడులో దుర్గామల్లేశ్వర స్వామి తదితర దేవాలయాలు భక్తులతో కళకళలాడుతూ శివనామ స్మరణలతో పూజలు నిర్వహించారు. ముఖ్యంగా శ్రీ గంగా సమేత పంచ లింగాల కొండ ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.ఆలయ పూజారి గట్టుపల్లి రామకృష? శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామ ృతఅభిషేకాలు, నిర్వహించారు. పెదఅలవలపాడులో ఉమా సోమేశ్వర స్వామి దేవస్థానంలో అర్చకులు మారెళ్ళ రామకృష్ణ ఆధ్వర్యంలో, పెదఇర్లపాడు దుర్గా సోమేశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు పలుకూరు సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి పలు దేవస్థానాలు దగ్గర సాంస్క ృతి కార్యక్రమాలు భక్తులను అలరించాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నిర్వాహకులు స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

గంగ దేవాలయంలో గంగసాని

విశాలాంధ్ర-పామూరు : మహాశివరాత్రి సందర్భంగా శనివారం మండలంలోని మోపాడు రిజర్వాయర్ వద్ద వెలిసియున్న గంగ దేవాలయం ను వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి దర్శించుకుని మండల ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని ప్రార్థించారు. జెడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయభాస్కర్ రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, రాగిపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామతీర్థంలో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలవబడే రామతీర్థంలోని శ్రీ మోక్ష రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారు జామునుండే భక్తులు స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రామతీర్థం తరలి వచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి భక్తులు విశేష పూజలు అభిషేకాలు పూజారులు నిర్వహించారు. దర్శనానంతరం భక్తులకు ప్రసాదాలను అందజేశారు. ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు మజ్జిగను పంపిణీ చేశారు. మహాశివరాత్రి సందర్భంగా రామతీర్థం వచ్చిన భక్తులకు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన సత్రాల నందు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ పికేట్ ను ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మహాశివరాత్రి సందర్భంగా మండలంలో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శనివారం తెల్లవారుజాము నుండి ఆలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. మండలంలోని మండలంలోని మల్లికార్జున పురం వద్ద, మరియు దోర్నాల శివాలయంలో, ఆలయ పూజారి అశ్విని కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తెల్లవారుజాము నుండే స్వామివారిని దర్శించుకున్నారు. శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు, హెూమాలు, శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దేవాలయాలు భక్తులతో కళకళలాడుతూ శివనామస్మరణలతో పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, నిర్వహించారు. అనుద్రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పంచముకునికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో జిల్లాలోని గ్రామాల నుండి శివాలయముకు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించుకొని అన్నదానం చేశారు.

శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో శివాలయాలకు తరలి వెళ్లి శివుని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సందర్భంగా దేవాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ముఖ్యంగా మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రధాన శివాలయం, మాధవరం గ్రామంలోని 500 సంవత్సరాల కాలం నాటి శ్రీ గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి దేవాలయం, తూర్పు గంగవరం గ్రామంలోని గుంటి గంగక్షత్రంలో ఉన్న శివాలయాలు, లక్కవరం గ్రామంలోని ప్రధాన శివాలయం, శివరామపురం గ్రామంలో వెలసిన ఆగస్త్యేశ్వర స్వామి దేవాలయం, తదితర దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బొద్దికూరపాడు గ్రామంలోని శ్రీ గంగా పర్వత వర్ధిని సోమేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం దేదీప్య మానంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామంలోని భక్తజనులు విరివిగా పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. పలు దేవాలయాలలో శివరాత్రి సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో పురుష భక్తులతో పాటు మహిళా భక్తులు విరి

శివరాత్రి ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే యాత్రికులకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తహశీల్దార్ వేణుగోపాలరావు ఎప్పటికప్పుడు శనివారం పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకొని, తిరుగు ప్రయాణంలో భక్తులకు నీళ్ల సదుపాయం, ఓఆర్ఎస్ ప్యాకెట్లను, వైద్య సదుపాయాలను, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అలాగే ఎండిఓ నాసర్‌రెడ్డి, తమకు కేటాయించిన, పనులను, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి సౌకర్యాలను, పార్కింగ్ ప్రదేశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, తహసీల్దార్ వేణు గోపాలరావు పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్తూరీ హారిక, కిషోర్ కిరణ్ కుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

భక్తులతో పోటెత్తిన శివాలయాలు

విశాలాంధ్ర-దర్శి : మహాశివరాత్రి సందర్భంగా మండలంలో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. శనివారం తెల్లవారుజాము నుండి ఆలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హరహర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మారుమోగాయి. ఆయాలవద్ద అన్నదాన నిర్వహించారు. మహిళలు తెల్లవారుజాము నుండే స్వామివారిని దర్శించు కున్నారు. వేకువజాము నుండే భక్తులు పుణ్యస్నానాలు ఆచరిం చారు. సైకత శివలింగాలకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. దర్శి మండలంలోని పోతవరం, కొత్తపల్లి,దర్శి, పులిపాడు, వెంకటాపురం, తదితర దేవాలయాలు భక్తులతో కళకళలాడుతూ శివనామస్మరణలతో పూజలు నిర్వహించారు. ముఖ్యంగా దర్శి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది స్వామి వారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ పూజారి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తెల్లవారు జాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. దేవస్థానంలో అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి పలు దేవస్థానాలు దగ్గర సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను అలరించాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా నిర్వాహకులు స్థానిక ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ మదన వేణుగోపాల స్వామి, శ్రీ వల్లి భుజంగేశ్వర స్వామి శివాలయంలలో పట్టణ రెండోవ ఎంపిటిసి ఆకుపాటి వెంకటేష్ మహాశివరాత్రి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు వెంకటేష్ కు అందజేశారు. ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ మహాశివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతీ ఒక్కరిలో ఆత్మశుద్దిని, పరివర్తనను కలిగిస్తాయని ఆకాంక్షించారు. ప్రత్యేకించి దేవస్థాన చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు మహంకాళి శివప్రసాద్, నారాయణం సత్తిబాబు స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు సిద్దవటం నరసింహ, పసుపులేటి రఘు, సిద్దవటం ఆంజనేయులు, అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తి వెంకటరాజా, వాయినేని రాఘవ, దుగ్గిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రామ సుబ్బారెడ్డి, పుప్పాల రామ్మూర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - భట్టిప్రోలు : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారు మ్రోగాయి. శనివారం తెల్లవారు జామునుంచే భక్తుి శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం శివునికి ఇష్టమైన రోజు కావడంతో శివునికి దేవాలయాల్లో విశేష అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని దక్షిణ ముఖ శివాలయంగా పేరు గాంచిన శ్రీ కంచి కామాక్షీ సమేత బాలకోటేశ్వరస్వామి దేవస్థానంకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వార్లను దర్శించుకుని టెంకాయలు సమర్పించారు. పాడి సంపద వృద్ధి చెందాలని కోరుకుంటూ తమ పాడి పశువులను దేవాలయానికి తీసుకువచ్చి ప్రదక్షణలు చేయించి చేదుకో కోటయ్య చేదుకో అంటూ శివనామస్మరణ గావించారు. అదే విదంగా అద్దేపల్లిలోని మద్దుల వారి శివాలయం, రథం సెంటరులోగల శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం, హేమ వితలేశ్వరస్వామి దేవస్థానాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్యే విజయరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీఎంసీ

విశాలాంధ్ర-పామూరు : మహాశివరాత్రి సందర్భంగా దుత్త లూరు కొండపై వెలిసిన యున్న శ్రీ రామలింగేశ్వర స్వామిని మాజీ జడ్పీటీసీ బొల్లా మాల్యాద్రి చౌదరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవ స్థానం ఆవరణలో ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామి రెడ్డిని మర్యాదపూర్వకంగా బొల్లా మాల్యాద్రి చౌదరి కలిశారు. కార్యక్రమంలో దనేంకుల బ్రహ్మయ్య, ఇర్రి కోటిరెడ్డి, కౌలూరి ఖాజా రంతుల్లా, గోళ్ళ వీరబాబు, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అనపర్తిలో చంద్రబాబును అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : అనపర్తిలో నిన్న రాత్రి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకొని మీటింగ్ జరగకుండా ఆపినందుకు దుర్మార్గ చర్య అని హనుమంతునిపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో "సైకో పోవాలి సైకిల్ రావాలి" "పోలీసుల నిరంకుశ వైఖరి విడనాడాలి" డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడమని పార్టీ కార్యాలయం నుంచి అంబేడ్కర్ బొమ్మ వరకు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిరెడ్డి పిచ్చిరెడ్డి, మండల నాయకులు మురహరి నర్సయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కూడలి దశరథ,తాతిరెడ్డి వీరనారాయణ రెడ్డి, ధారా నారాయణ, దుగ్గెంపూడి అంకిరెడ్డి, కొప్పుల బాల, గంటా పెద్దిరెడ్డి, గాయం చెన్నారెడ్డి, బాల గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : నాయకులు, కార్యకర్తలు సమ న్వయంతో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత కు కృషి చేయాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి అన్నారు. మండల కేంద్ర మైన తాళ్లూరులో మండల పార్టీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో ఉన్న సమస్యలను పార్టీ కార్యాలయంలో కూర్చొని పరిష్క రించుకోవడానికి ప్రయత్నించాలని ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు నడవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గ కార్యదర్శి మానం రమేష్ బాబు, కొర్రపాటి రామయ్య, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సూరిబాబు, ఎస్.కె కాసిం సైదా, మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్, రాచకొండ వెంకట్రావు, నాగార్జున రెడ్డి, సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు హుస్సేన్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల తెలుగుదేశం పార్టీ ఇతర నాయకులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు... అన్ని వసతులు కల్పిస్తాం

ఎస్‌సి హాస్టల్ విద్యార్ధినులకు ఎమ్మెల్యే వాగ్దానం

విశాలాంధ్ర-శింగరాయకొండ : ఎస్సీ హాస్టల్‌లో వసతులు లేక చదువుకోవడానికి ఇబ్బంది పడు తున్న హాస్టల్ విద్యార్థినులతో శాసన సభ్యులు బాలవీరాంజనేయ స్వామి సమస్యలపై శనివారం చర్చించారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే స్వామికి విద్యార్థినులు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను మీడియాద్వారా వివరాలు అన్ని తెలుసుకున్నానని విషయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ వరకు తీసుకెళ్ళానని, కలెక్టర్‌తో చర్చించానని విద్యార్థినులకు తెలిపారు. మీకు కావాల్సిన అన్ని వసతులు ఏర్పాటు జరుగుతాయని అధైర్యపడవద్దని విద్యార్థులకు ధైర్యం చెప్పారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శింగరాయకొండ: ఉపాస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మూలగుంట పాడులోని దేవిసీ ఫుడ్ ఫ్యాక్టరీలో కార్మికులకు వైద్యశిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ, ఊపిరితిత్తుల పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. శిబిరంలో సుమారు 200మంది కార్మికులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో వైద్యులు అనిల్‌కుమార్, కె.జ్యోత్స్న, జి.శ్రీనివాసులు, ఉపాస్ హాస్పిటల్ డైరక్టర్ ప్రకాష్ చావ్లా, దేవీసీఫుడ్ జీఎం మోహన్‌బాబు, ఉపాస్ ఎజీఎం కృష్ణ, మెడికల్ సిబ్బంది, ఎగ్జిక్యూటివ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా సాగిన ఆర్థోపెడిక్ వైద్యుల

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ప్రకాశం ఆర్థోపెడిక్ అసోసియేషన్ సహకారంతో ఒస్సాప్ క్రికెట్ లీగ్-2 క్రికెట్ మ్యాచ్ సిరీస్ శనివారం అత్యంత ఉత్సాహంగా ఒంగోలు శర్మ కాలేజీ క్రికెట్ మైదానంలో ప్రారంభ మైంది. డాక్టర్ రావిపాటి జయ శేఖర్ ఉదయం మొదటగా ప్రకాశం మరియు విశాఖపట్నం ఆర్థోపెడిక్ సర్జన్స్ క్రికెట్ల జట్ల మధ్య గేమ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. ఒంగోలు ఫ్యామిలీ కోర్ట్ జడ్జి అమ్మన రాజ ముఖ్య అతిథిగా పాల్గొని మొదటిగా బ్యాటింగ్ చేసి వైద్యులలో ఉత్సాహాన్ని నింపారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విశాఖపట్నం ఆర్థోపెడిక్ వైద్యుల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 170 పరుగులు చేయగా తరువాత బ్యాటింగ్‌కు దిగిన ప్రకాశం ఆర్థో వైద్యుల జట్టు 150 పరుగులకే వికెట్లను కోల్పోయి పెవిలియన్ దారి పట్టింది. ప్రకాశం జట్టులో కెప్టెన్ డాక్టర్ జీవన్ 30 పరుగులు, డాక్టర్ కొండలరావు 50 పరుగులు చేసి చెమ టోడ్చారు. విశాఖపట్నం జట్టు కెప్టెన్ డాక్టర్ లీలా ప్రసాద్ అద్భుతమైన ఆటతీరును ప్రద ర్శించారు. 85 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన విశాఖపట్నం జట్టు వైద్యులు డాక్టర్ వేణు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని అందు కున్నారు. సాయంత్రం విశాఖపట్నం మరియు గుంటూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను డాక్టర్ రావిపాటి జయశేఖర్ టాస్ వేసి ప్రారం భించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న విశాఖపట్నం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 140 పరుగులు చేయగా తరువాత బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు వైద్యుల జట్టు 18 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించారు. గుంటూరు జట్టు కెప్టెన్ డాక్టర్ సుధీర్ రెడ్డి ఆట తీరు అందరినీ ఆకట్టు కుంది. గుంటూరు జట్టు వైద్యులు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీ అందుకున్నారు. ఒస్సాప్ క్రికెట్ లీగ్ సీజన్ 2 అధ్యక్షులైన డాక్టర్ మాల్యాద్రి నాయుడు, సెక్రటరీ డాక్టర్ రావిపాటి జయశేఖర్ పర్య వేక్షణలో జరిగిన ఈ మ్యాచ్‌లలో ప్రకాశం, విశాఖపట్నం, గుంటూరు జిల్లాల ఆర్థోపెడిక్ వైద్యుల జట్లు పాల్గొన్నాయి. రేపు ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ పల వంశీ కృష్ణ, డాక్టర్ ఉమాపతి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ శ్రీమన్నారాయణ, డాక్టర్ సుబాష్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 20 లక్షల సొంత నిధులతో సర్పంచ్ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి పంచాయితీ పరిధిలోని జిలుగువారిపల్లి స్కూల్ నుంచి గ్రామం లోపలివరకు కీ.శే. ముత్యాల వెంకటరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు ముత్యాల నారాయణరెడ్డి, సర్పంచ్ సతీమణి విజయభారతి సొంత నిధులు సుమారు 20 లక్షలతో వేసిన సిమెంటు రోడ్డును శనివారం సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి ముత్యాల భారతినారాయణరెడ్డి మాట్లాడుతూ తనను అయ్యలూరివారిపల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ జిలుగువారిపల్లి గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రూ.20 లక్షలు సొంత డబ్బులతో సిమెంటు రోడ్డు వేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్యాల భారతి నారాయణరెడ్డి సొంత నిధులతో తమ గ్రామానికి సిమెంటు రోడ్డు వేయించినందుకు గ్రామ ప్రజలు అబి నందనలు, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ముత్యాల రమణారెడ్డి, గూడపురెడ్డి రమణారెడ్డి, ఆవుల తిరుపతయ్య, జిలకర నారాయణ, సమ్మిన తిరుపతయ్య, చేవూరి చిన్నయ్య, పాలుగుళ్ల నారాయణ, పాలుగుళ్ల తిరుపతిరెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గానుగపెంట మోహన్‌రెడ్డి, గంటా బ్రహ్మారెడ్డి, గూడపురెడ్డి తిరుపతిరెడ్డి, సన్నపురెడ్డి శివారెడ్డి, ఆవుల ఓబులేసు, చిన్నావుల శ్రీనివాసులు, అయ్యలూరివారిపల్లి, జిలుగువారిపల్లి గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటప్పకొండకు తరలిన భక్తులు

విశాలాంధ్ర - యద్దనపూడి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని అనంతవరం యనమదల యద్దనపూడి, చిలుకూరువారిపాలెం వింజనంపాడు పోలూరు గన్నవరం పూనూరు గ్రామాలలో భక్తులు కోటప్పకొండకు తరలి వెళ్లారు. వేకుజాము నుంచి గ్రామాలల్లో శివాలయాలు భక్తులతో కిటకిటలాడినవి ఆలయ అర్చకులు మహా శివునికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

యథావిధిగా 'స్పందన'

విశాలాంధ్ర - బాపట్ల : స్పందన కార్యక్రమం సోమవారం యథావిధిగా కొనసాగుతుందని బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారిని కె.లక్ష్మిశివజ్యోతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు మొదలవుతుందని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నేతాజీ సేవా సమితి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - చీరాల : నేతాజీ సేవా సమితి చేస్తున్న సేవలు అభినంద నీయమని చీరాల వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు అన్నారు. శనివారం నేతాజీ సేవాసమితి సేవా కార్యక్రమాలకి చీరాల వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో సేవాభావం కలిగి ఉండాలని అన్నారు. ముందుగా పేరాల చిన్న రథం సెంటర్లో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహనికి నివాళి అర్పించి అనంతరం పేదలకు,రిక్షా కార్మికులకు ఉచిత అల్పాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితిఅధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి, సత్యనారాయణ, హరి హరరావు, నాగేశ్వరరావు, నరేష్,అన్నంరాజు సుబ్బారావు,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-పర్చూరు : దళిత, బహుజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తూర్పు రాయలసీమ నియోజక వర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నీలం శామ్యూల్ మోజెస్ తెలిపారు. శనివారం పర్చూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వాదించాలని అభ్యర్థించారు. సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. అనంతరం అంబేడ్కర్ నగర్, ఇందిరా కాలనీ, నెహ్రూనగర్‌లో ప్రచారం నిర్వహించారు. వీరివెంట బీఎస్పీ మండల అధ్యక్షులు గేరా స్వరాజ్‌కుమార్, గమ్మిడి యేసురత్నం, గద్దె ఆనంద్, నలిగల కిషోర్, పూరిమిట్ల జాన్‌బాబు, యడ్లపల్లి శామ్యూల్ ఉన్నారు.

చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం దుర్మార్గం

విశాలాంధ్ర - అద్దంకి : చంద్రబాబు అనపర్తి పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గమని, దేశంలో ఎక్కడాలేని ఆంక్షలు ఈరాష్ట్రంలోనే పెట్టడం జగన్‌రెడ్డి ఫ్యూడల్ మనస్తత్వానికి నిదర్శనమని తెదేపా నేతలు జగన్‌రెడ్డి నిరంకుశత్వ పాలనపై మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అనపర్తి పర్యట నను అడ్డుకున్నందుకు నిరసిస్తూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ఆదేశాల మేరకు శనివారం అద్దంకిలో తెదేపా నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు రోడ్డు షోలో జనప్రభం జనంతో జగన్‌రెడ్డి వెన్నులో వణుకు పుట్టిందన్నారు. చంద్రబాబు,లోకేష్ పర్యటనలతో తాడేపల్లి పునాదులు కదులుతున్నాయని, నిద్రలేని రాత్రులు గడుపుతున్నార న్నారు. అనపర్తి సభకు జిల్లా పోలీసుల నుంచి అనుమ తులు తీసుకున్నా అకారణంగా సభకు అనుమతులు లేవంటూ అడ్డుకోవడం అప్రజాస్వామికం అన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్క ర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. రాక్షసత్వం ప్రదర్శిస్తున్న జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రతిపక్ష నాయకుడి పర్యటనను అడ్డుకోవడం నిజంగా దిగజారుడు తనమని ఇకనైనా పోలీసులు, రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, తెలుగు మహిళా, యువత, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనారిటీ అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

బాపట్లలో జోరుగా కోడిపందేలు

- వైసీపీ నాయకుడి జాతి పుంజుల పెంపకం కేంద్రం
- కత్తులు దూసిన కోళ్లు
- రెండు రోజులుగా యథేచ్ఛగా కోడిపందేలు
- ఇతర జిల్లాల నుంచి భారీగా వచ్చిన పందెపురాయుళ్లు
- పోలీసులకు సమాచారం ఇచ్చినా కన్నెత్తి చూడని వైనం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా కేంద్రంలో రెండు రోజులుగా పందెపు కోళ్లు కత్తులు దూస్తున్నాయి. బాపట్ల నుంచి పాండురంగాపురం వెళ్లే రోడ్డులోని వైసీపీ నాయకుని జాతి పందెపు కోళ్ల పెంపకం కేంద్రంలో భారీ స్థాయిలో కోడిపందేలు జరిగటం పోలీసు పనితీరును ప్రశ్నిస్తుంది. కోడి పందేలు జరుగుతున్నాయని సమాచారం పోలీసులకు ఇచ్చినా పోలీసులు కనీసం కన్నెత్తి కూడా చూడటం ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పాండురంగాపురంకు సమీపంలో ఉన్న గుడి వద్ద ఉన్న జాతి పందెపు కోడి పుంజుల పెంపకం కేంద్రంలో శుక్రవారం ఉదయం నుంచి భీమవరం, తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి కార్లలో వచ్చి పందెలు వేస్తూ లక్షల్లో చేతులు మారుతున్నాయి. ఒకప్పుడు పందెం వేయాలంటే గ్రామ శివారుల్లో అడవుల్లోకి వెళ్లి కోడి పెందేలు వేసే వ్యక్తులు జిల్లా కేంద్రంలో అధిక సంఖ్యలో గుంపులుగా వాహనాల్లో వచ్చి పందెలు వేస్తున్నారు. జిల్లా కేంద్రంలో కోడి పందేలు వేస్తున్న పోలీసులు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

నిఘా వ్యవస్థ నిద్ర పోవటం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. ఎక్కోడో గ్రామ శివారుల్లో చిన్న పందేలు వేసుకునే పందెపు రాయుళ్లను పట్టుకుని తీవ్ర ప్రచారం చేసుకునే పోలీసులు జిల్లా నడిబొడ్డున భారీ స్థాయిలో కోడి పందెం జరుగుతున్న ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.

పోలీసులు స్పందించి కోడి పందేలు

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండల చైర్మన్, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి శనివారం దోర్నాల మండల నాయకులు పూల మాలలతో, శాలువలతో మండల కేంద్ర మైన పెద్దదోర్నాలలో వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో శ్రీ భ్రమరాంబమల్లికార్జునస్వామి వార్లను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో పెద్ద దోర్నాలకు ఏపీ టూరిజం రిసార్ట్స్‌కు చేరుకున్నారు. సమాచారం తెలుసుకున్న పెద్ద దోర్నాల మండల వైసీపీ నాయకులు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట రామిరెడ్డిలను కలిసి ఘన స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏపీ టూరిజం రిసార్ట్‌లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని సన్మానించిన వారిలో పెద్దదోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఘంటా వెంకటరామిరెడ్డి, నాయకులు ఘంటా గురవారెడ్డి, కర్ర మల్లారెడ్డి, వెన్న.కాశిరెడ్డి, గజవల్లి బాలకాశయ్య, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి వినికిడి యంత్రం పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం సింగరాయ కొండ మండలం శానంపూడి గ్రామ నివాసి కోటిపల్లి లింగాలుకు శ్రవణ యం త్రం అందించడం జరిగింది. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శానంపూడి గ్రామంలో పర్యటిస్తున్న కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ వరికూటి అశోక్‌బాబు దృష్టికి లింగాలు పరిస్థితిని గ్రామ ముఖ్య నాయకులు తీసుకువెళ్లారు. దీనితో స్పందించిన అశోక్‌బాబు లింగాలుకు మన్నం వెంకయ్యతో మాట్లాడి ఆ శాఖ అధికారిని అర్చనతో సంప్రదించి శ్రవణ యంత్రం మంజూరు చేయించడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉదయ్ కుమార్ జేసీయస్, మండల కన్వీనం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ చింతపల్లి హరిబాబు చేతుల మీదుగా దివ్యాంగుడికి శ్రవణ యంత్రం అందించడం జరిగింది. కార్యకక్రమంలో పలువురు పార్టీ నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో మన్నం వెంకయ్య, రాజేష్ పసుమర్తి కొండేపి ఏఎంసీ డైరెక్టర్ రామకృష్ణ, దాసరి సుబ్బారావు, కసుకుర్తి నవీన్, కందుల రామూర్తి, కసుకుర్తి వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ రమణకు మారం పరామర్శ

విశాలాంధ్ర-చీమకుర్తి : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో చీమకుర్తి పట్టణంలోని ప్రముఖ సూర్య దినపత్రిక రిపో ర్టర్ ఎంవి రమణారావు గాయాల పాలయ్యాడు. శనివారం రమణా రావు స్వగృహంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ మారం వెంకారెడ్డి రమణా రావును కలిసి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. మల్టిపుల్ రిబ్స్ ఫ్యాక్చర్ అయిందని రమణ తెలిపారు. డాక్టర్‌ల సలహా మేరకు ఇంటివద్ద ఉండి విశ్రాంతి తీసుకోవాలని మారం వెంకారెడ్డి సూచించారు. త్వరగా కోలుకోవాలని మారం వెంకారెడ్డి అన్నారు. బీసీ నాయకులు కోట రాములు, వద్ది నరసింహారావు, విశాలాంధ్ర పత్రిక రిపోర్టర్ శ్రీనివాసరావు, హెచ్‌యం టీవీ రిపోర్టర్ నరేష్, మారం వెంకటేశ్వరరెడ్డి, రామకృష్ణారెడ్డి పరామర్శించారు.

అటవీశాఖ అధికారులకు తుపాకుల పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : నాగార్జునసాగర్-శ్రీశైలం పెద్ద పులుల అభయారణ్యం మార్కా పురం అటవీ డివిజన్ పరిధిలోని అటవీ అధికారులకు ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావు చేతుల మీదుగా శనివారం తుపాకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తుపాకులు ఇవ్వటం వల్ల రేంజ్ స్థాయి సిబ్బంది మరింత సమర్థవంతంగా అడవులు వన్యప్రాణుల రక్షణలో పనిచేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. తుపాకులు అందుకున్న వారిలో డిప్యూటీ రేంజ్ అధికారులు అరిఫ్ ఖాన్, ముక్కు ప్రసాదరెడ్డి, రామ్మోహన్‌రావు, సెక్షన్ అధికారులు చెన్నయ్య మరియు శ్రీను, అటవీ బీటు అధికారులు వెంకటేశ్వర్లు, భానుప్రసాద్, రోశయ్య, గురవయ్య మరియు ధనలక్ష్మి ఉన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పండగ పూటా తప్పని ఇబ్బందులు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : అధికారుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతుంది సెలవు అనేది లేకుండా ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు నిత్యం విధులు నిర్వహిస్తూనే ఉంటున్నారు. పండగ పూట కూడా అధికారులకు సెలవు లేకుండా పోవడంతో చాలామంది అధికారులు సిబ్బంది వారి బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయ స్థితిలో పడ్డారు. ప్రభుత్వం ఉదయం 10 గంటల లోపు ముఖా హాజరు వేయాలి అనే నిబంధనలను కచ్చితంగా పెట్టినట్లుగానే ప్రతి ప్రభుత్వ అధికారి కూడా సాయంత్రం ఐదున్నర గంటల తర్వాత కార్యాలయాలలో ప్రభుత్వ పరమైన పనులు చేయకూడదని ప్రత్యేకమైన జీవో తీసుకురావాలని చాలామంది అధికారులు మనసుల్లో కోరుకుంటున్నారు అయితే బయటికి చెప్పుకో లేకపోతున్నారు. అయితే జిల్లా కార్యాలయంలో మాత్రం ఐదు గంటల తర్వాత వెళ్ళి పోతున్నారు మండల స్థాయిలో మాత్రం అధికార యంత్రాంగం అల్లడిపోతున్నారు.

స్వామివారి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలో వేంచేస యున్న పోతులూరి వీరబ్ర హ్మేంద్ర స్వామి వారి 15వ వార్షికో త్సవ కళ్యాణ మహోత్సవం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని శనివారం వైభవంగా జరి గింది. స్వామివారి పూజా కార్యక్ర మంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పాల్గొని పుష్పాభిషేకం చేశారు. భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనం తరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శివాలయాలు కిటకిట

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మహాశివరాత్రి సందర్భంగా పట్టణ ప్రాంతంలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడింది. శివరాత్రి రోజున వేకువ జామున లింగో ద్భవ పూజలుకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకొంది. పురాణాల ప్రకారం త్రిమూర్తులలో ఒకరైన పరమేశ్వరునికి అత్యంత అభిష్టమైన వేడుక మహా శివరాత్రి రోజు వేకువ జామున లింగోద్భవ పూజలు చేస్తారు. బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు కోనా రఘుపతి,తేదేపా ఇంచార్జ్ వేగేసిన నరేంద్ర వర్మ, వైసీపీ నాయకులు గాదె వెంకటరెడ్డి, గాదె మధుసూదన రెడ్డి, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.